11వ పాఠం సెప్టెంబరు 5-11

# గృహ నిర్వాహకత్వము మరియు సువార్త సేవ

## సబ్బాతు మధ్యాహ్నము సెప్టెంబరు 5

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : 2కొరింథి 8-9; యోహాను 3:16; యోహాను 17:5; లూకా 9:58; ప్రకటన 13:8; రోమా 12:8; రోమా 15:26,27.**

**కంఠతవచనం : "మీరు మన ప్రభువైన యేసుక్రీస్తు కృపను ఎరుగుదురు గదా! ఆయన ధనవంతుడై యుండియు, మీరు తన దారిద్ర్యము వలన ధనవంతులు కావలెనని, మీ నిమిత్తము దరిద్రుడాయెను" (2కొరింథి 8:9).**

2వ కొరింథి 8, 9లో యూదయలో ఉన్న వారి సహోదరి, సహోదరులకు సువార్త సేవ చేయవలసినదిగా కొరింథీయులకు అవకాశమును పౌలు ఇచ్చినట్లు చూపిస్తున్నాయి. ఈ వాక్యముల ప్రకారము "ఇచ్చుట" అనునది దేవుడు మనకు అనుగ్రహించుచున్న ఆధిక్యత. ఆవిధముగా ఇచ్చుట ద్వారా క్రీస్తు తన జీవితమునే ఇచ్చిన ఆ స్వభావమును మనము అంగీకరించినట్లవుతుంది. పరలోకపు భాషలలో ఒకటి ఇచ్చేదైయున్నది. ఈ ప్రాముఖ్యమైన మాటలను గమనించండి. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానిని అనుగ్రహించెను" (యోహాను 3:16).

"ఇంకా మనము ముందుకు వెళ్ళినట్లయితే యోహాను 3:16 చాలా స్పష్టముగా యేసును ఇచ్చుటలో దేవుని యొక్క లక్ష్యమును నిరూపించుచున్నది. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవాని యందు విశ్వాసముంచు ప్రతివాడు నశింపక నిత్యజీవము పొందును. గృహ నిర్వాహకత్వము మరియు సువార్త సేవ ఈ రెండు కలిసి వెళ్ళును అని ఈ వాక్యాలు చెప్పుచున్నవి. ఒక నాణెమునకు రెండు అంచులున్నట్లు ఈ రెండు విడదీయరానివిగా కలిసి ముందుకు సాగిపోవును. అందుచేతనే పౌలు మరియు ఆయన తోటి పనివారు "దేవుని మర్మముల విషయములో గృహ నిర్వాహకుల పని చెప్పుకొనిరి" (1కొరింథి 4:1) అదే భావము కలిగిన వారముగా మనము కూడా గృహ నిర్వాహకులమే.

ఈ వారం మన గృహనిర్వాహకత్వము మరియు సువార్త సేవ అనే అంశములను గూర్చి చదువబోవుచున్నాము. ఈ రెండు విషయాలు యేసు యొక్క మాదిరిలో వేర్లు నాటుకొని వున్నవి. నిజానికి గృహ నిర్వాహకత్వము, సువార్త సేవ విడదీయరానివిగా

పనిచేయును. దేవుని యొక్క సువార్త సేవను సంఘము నెరవేర్చుట కొరకు ఆర్థికపరమైన మరియు మానవ వనరులను దేవుడు అనుగ్రహించెను.

–సెప్టెంబరు 12, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతు బడి పాఠమును చదువుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **సెప్టెంబరు 6**

## యేసు యొక్క మాదిరి

యూదయలో క్షీణదశలో ఉన్న క్రైస్తవ దేవాలయాల కొరకు కొంత చందా ప్రోగు చేసే కార్యక్రమమును ముగించే దశలో కొరింథులో ఉన్న సంఘ సభ్యులను పౌలు ప్రోత్సహించుచున్న సందర్భమును 2కొరింథు 8 మరియు 9లో చర్చించెను. చూస్తుంటే ఆ పనిని చేయుటకు వారు అప్పటికే తీర్మానము తీసుకున్నారు. (2కొరింథి 8:10,11; 2కొరింథి 9:5; 1కొరింథి 16:1–4 కూడా చూడుడి) అయితే వారి మధ్యను మరియు పౌలు మధ్యను సంబంధాలు కొంత వరకు చెడిపోవడం వలన సమస్యలు కొంచెము జఠిలమైనవి. ఆ సమస్యలను గూర్చి పరిష్కారమునకు వచ్చిన తరువాత (2కొరింథి 1–7) పౌలు ఇప్పుడు ఆ కార్యము యొక్క చివరి దశను ప్రోత్సహించుచుండెను (2కొరింథి 8–9)

ఆరంభములో పౌలు వారి దృష్టికి మాసిదోనియా వాసులను మాదిరిగా చూపించి వారికి విజ్ఞప్తి చేసెను (2కొరింథి 8:1–7) వారు బహు పేదరికములో ఉన్నను వారికున్న సంపదను ధారాళముగా ఇచ్చుటకు వారు వెనుకాడలేదు. (2కొరింథి 8:2) అవును పేదరికము దాతృత్వము రెండూ కలిసి నడవగలవు. ఆవిధముగా మాసిదోనియా నివాసుల యొక్క దాతృత్వము చాలా మెచ్చుకోదగినది. యేసు మన కొరకు ఏ విధముగా తనను తాను అర్పించుకొనెనో ఆ రీతిగానే మాసిదోనినివాసులు యేసుకు నకలుగా యిచ్చిరి (2కొరింథి 8:8–15).

**2కొరింథి 8:9 చదువుడి. యేసు మాదిరిని గూర్చి ఈ వాక్యము ఏమి చెప్పుచున్నది?**

2కొరింథి 8:9లోని పౌలు యొక్క ఈ వాక్యము బైబిలంతటిలో చాలా ఆశ్చర్యమును కలిగించేది, శక్తివంతమైనది మరియు గంభీరమైనది. పౌలు యేసు యొక్క సువార్త సేవను గురించి చాలా తక్కువగా అపురూపమైన మాటలను పలికెను. ఇందులో చాలా వేదాంతము ఇమిడియున్నది. ఇది ఒక్క వాక్యములో చెప్పబడిన విమోచన యొక్క వృత్తాంతమైయున్నది.

ఈ వృత్తాంతమును చాలా ప్రభావితము చేసే రీతిలో ఆర్థిక సంబంధమైన భాషలో వివరించెను. అవును యేసు చాలా ధనికుడు. ఆయన సంపద ఆయన పరలోకములో ఉన్నప్పటి విషయాన్ని సూచిస్తుంది (యోహాను 17:5) పరలోకములో ఉన్న తన మహిమను వదులుకొని, విచారముతో నిండిన ఈ ప్రపంచములోనికి వచ్చుటకు అంగీకరించి పేదవాడై

పోవుటకు ఒప్పుకొనెను. ఆయన అక్షరార్థముగా పేదవాడయ్యెను (లూకా 9:58) ఆయన దేవునితో సమానుడైయుండి కూడా దాసుని స్వరూపము ఎంచుకొని తనను తాను రిక్తునిగా చేసుకొని మానవుని స్వరూపములో పుట్టెను. “మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపమును ధరించుకొని తన్నుతాను రిక్తునిగా చేసికొనెను” (ఫిలిప్పి 2:7; ఫిలిప్పి 2:8).

మనము శాశ్వతముగా ఆయనతో జీవించుటకు వీలుగా, యేసు తన సొంత ప్రాణమును అర్పించెను. ఆయన చేసిన అర్పణకు లక్ష్యమున్నది. అదే మన రక్షణ. గృహ నిర్వాహకత్త్వము సువార్త సేవ రెండూ కలిసి ప్రయాణిస్తాయి. 2కొరింథి 8–9 మనకు ఏమి చెప్పుచున్నదంటే ప్రత్యేకమైన డబ్బుతో కూడిన చందా విషయము. ఈ వృత్తాంతము యేసు మీద ఆధారపడినది. ఈ సమయములో మతపరమైన నియమాలు, చందాల రూపములో సమర్పించు వరములను గూర్చి మాట్లాడుచుండగా అవన్ని తన్ను తాను అర్పించుకున్న అర్పణ మీద ఆధారపడి ఉంది.

**యేసు పుట్టుక జీవితము మరణము పునరుత్తానము గురించి ఇవన్ని నీ కొరకే చేయబడినవి అని గ్రహించితే నీ స్పందన ఏవిధంగా ఉంటుంది?**

**సోమవారం** **సెప్టెంబరు 7**

## ప్రేరేపణ

**2కొరింథి 8:1,5 మరియు 2 కొరింథి 9:7,9,13,15 చదువుడి. ఈ వాక్యాలలో ఉన్న ముఖ్యమైన లేక కేంద్ర వర్తమానము ఏమిటి?**

2కొరింథి 8 మరియు 9లో “ఇచ్చుట” అనే విషయాలను గూర్చి చర్చించెను. దేవుని కృపను గూర్చి తెలియజేయబడెను (2కొరింథి 8:1) తమ్మును తాము అప్పగించుకొనిరి (2కొరింథి 8:5) మీ హృదయములో ఒప్పుకున్న ప్రకారం ఇయ్యుడి. సంతోషముగా ఇచ్చు వారిని దేవుడు ప్రేమించును (2కొరింథి 9:7) పేదలకు అతడు ఇచ్చెను (2కొరింథి 9:9) మీరు ధారాళముగా ఇచ్చిన దానిని బట్టి మీరు దేవునిని మహిమపరచెదరు (2కొరింథి 9:13) చెప్పశక్యముగాని ఆయన వరమును గూర్చి దేవునికి స్తోత్రము (2కొరింథి 9:15) ఇచ్చుటను గూర్చి 2కొరింథి 8,9 మాట్లాడుచున్నవి. అవి ఇచ్చుటతో ఆరంభించెను (2కొరింథి 8:1; 2కొరింథి 9:15) “ఇచ్చుట” అనే తలంపు మీ మనస్సులలో భద్రపరచుకొని ఈ రెండు అధ్యాయాలు చదువుడి. మనము కానుకలిచ్చుటకు గల నాలుగు ప్రధాన కారణాలను ఆ రెండు అధ్యాయాలు తెలియపర్చెను.

**దేవుని కృపనుబట్టి కృతజ్ఞత తెల్పుట (2కొరింథి 8:1; 2కొరింథి 9:14,15).**

2కొరింథి 8–9 “దేవుని కృప”తో ఆరంభించబడెను (2కొరింథి 8:1) కొంచెం ముందుకు వెళ్ళిన యెడల పౌలు ఈవిధంగా చెప్పెను. “మీరు ప్రభువైన యేసు కృపను ఎరుగుదురు గదా” (2కొరింథి 8:9) దేవుని కృప మరియు క్రీస్తును ఈ వాక్యములో

పరిచయము చేయబడెను. కానుకలను ఇచ్చుట అలవాటు చేసుకొనెను. కానుకలిచ్చుట ద్వారా మన జీవితంలో దేవుని కృపను గుర్తించినట్లవుతుంది.

"ఇచ్చుట" అనే భావముతో కృప అనే పదము గ్రీకు భాషలో ఖారిస్ చాలా సార్లు 2కొరింథి 8-9లో కనిపిస్తుంది.

అదేవిధంగా ఖారిస్ అనే పదము ఆరంభములోను ఈ వాక్యాల చివరిలో కూడా కనిపిస్తుంది (2కొరింథి 8:1, 2కొరింథి 9:14,15) పౌలు ఈ మాటను వేర్వేరు అర్ధములో మన జీవితాలలో క్రీస్తు యొక్క కృపను గూర్చి వివరించెను.

**యేసు యొక్క మాదిరిని అనుసరించాలనే కోరిక (2కొరింథి 8:9)** యేసు చాలా ధనవంతుడు మరియు పేదవాడాయెను. ఇవి అన్నియు క్రీస్తుకు సాదృశ్యముగా ఉపయోగించబడెను. అనగా యేసు పరలోకములో ఉన్నపుడు ధనవంతుడుగాను, ఈ లోకంలో జన్మించినపుడు పేదవాడుగాను పరిచయం చేయబడెను. అలా మారుటకు కారణము "యేసు సమస్తమును సమర్పించెను.

మానవుల రక్షణార్ధమై, మన కానుకలను సమర్పించుట ద్వారా ఇతరులు క్రీస్తును తెలుసుకొనుటకు అవి సాధనములుగా సహాయపడును.

**దేవుని దీవెనలను పంచుకొనాలనే కోరిక కలిగియుండుట (2కొరింథి 9:10,11).**

మనము ముందుగా దేవుని యొద్ద నుండి పొందితిమి కాబట్టి మనము ఇతరులకు ఇవ్వగలుగుచున్నాము. ధారాళముగా ఇచ్చులాగున దేవుడు మనలను ధనవంతులుగా చేయును.

**నిష్కపటమైన ప్రేమ (2కొరింథి 8:8,24)**

"ఇచ్చుట" అనునది నిజమైన ప్రేమకు నిదర్శనము. మన హృదయములో ప్రేమ ఉన్నదనుకొనుటకు మనమిచ్చే కానుకలు మరియు ఇతరులకు చేసే సహాయము రుజువుగా ఉండును. దానిని ఇంగ్లీషులో నీ నోరు ఎక్కడున్నదో అక్కడే నీ డబ్బు ఉండును అనే సామెత ఉన్నది.

**నీవు ఎంత దాతృత్వము కలిగియున్నావు? సిలువను దృష్టిలో పెట్టుకొని ఎంత ఇవ్వగలవు?**

**మంగళవారం** **సెప్టెంబరు 8**

## ప్రణాళిక వేయుట

**2కొరింథి 9:7 చదువుడి. చందాలనిచ్చుటను గూర్చి ఈ వాక్యము ఏమి చెప్పెను?**

ఈ లోకము పాపములో పడకముందే దీనిని రక్షించాలనే తీర్మానమును దేవుడు తీసుకున్నాడు. క్రీస్తు ఈ లోకమునకు వచ్చి చనిపోవాలనే ప్రణాళిక జగదుత్పత్తికి ముందే వేయబడినది. (ప్రకటన 13:8) దేవుడేదో ఆయనకు తెలియకుండా ఈ పని జరగలేదు.

యేసు ద్వారా తనను ఈ లోకమునకు అనుగ్రహించుకోవాలని ప్రణాళికను వేసుకొనెను. 2కొరింథి 8,9లో ప్రణాళిక వేయుటనునది అవసరమైన మతధర్మవేదాంత శాస్త్రమునకు సంబంధించినదైయున్నది. దానిలో ప్రధానముగా 'ఇచ్చుట' అనే నియమమును పాటించుట ద్వారా ఆ ప్రణాళిక అమలు పర్చబడుతుంది. దీనిని రెండు విధాలుగా చూడవచ్చును.

**మొదటిది : పూర్వము తీసుకున్న తీర్మానమునుబట్టి ప్రణాళిక వేయబడును.**

"మీ హృదయములో ఏమి నిర్ణయించుకున్నారో దాని ప్రకారము మీలో ప్రతివాడు ఇయ్యవలెను" (2కొరింథి 9:7) అని పౌలు చెప్పెను. "నిర్ణయించుకొనిన" లేక "తీర్మానించుకొనిన" అనే పదము గ్రీకు భాషలోని "ప్రాయరియో" అనే క్రియా పదమునుండి తర్జుమా చేయబడినది. ఈ క్రియా పదము అనేక అర్థములతో కూడుకొనినది. ఆ పదములోని 'ప్రో' అనగా ముందుగానే అనియు 'యారియో" అనగా తీర్మానించుకొనుట అని అర్థము. పౌలు ఈ వాక్యము యొక్క ఆరంభములో మీలో ప్రతి ఒక్కరు అని సంబోధించుట ద్వారా అక్కడ ఇవ్వబోయే కానుక అందరూ సమానముగా ఇవ్వాలనే భావము లేకుండా ఎవరి మట్టుకువారు "వేర్వేరుగా మొత్తము" అనే భావము ఉన్నది. క్లుప్తముగా చెప్పాలంటే ప్రజలు ఒక్కొక్కరుగా ఏమి నిర్ణయించుకుంటే అది ఇవ్వాలని అర్థము.

**రెండవదిగా : ఎవరివంతు ప్రకారము వారు ఇవ్వాలి అనే నియమము ఈ ప్రణాళికలో ఇమిడియున్నది.**

మాసిదోనియులు "వారికి కలిగినదాని ప్రకారము ఒక్కొక్కరు ఇచ్చిరి" (2కొరింథి 8:3) అని పౌలు చెప్పుచున్నాడు. తరువాత ఎవరికి కలిగిన దానిప్రకారము లేక వంతు ప్రకారము అనే నియమమును కొరింథీయులు కూడా పాటించాలి అని పౌలు చెప్పాడు. వారు ముందుగానే ఒక పనిని చేయాలని తీర్మానించుకొనిన ప్రకారము దానిని పూర్తిచేయాలని కొరింథీయులను పౌలు ప్రోత్సహించాడు. వారికి కలిగిన వనరులను ఉపయోగించి, వారు తలపెట్టిన కార్యమును ముగించమని పౌలు ప్రేరేపించాడు (2కొరింథి 8:11) వ్యక్తికి కలిగిన దానిలో నుండే కానుక ఇవ్వాలి గాని లేనిదానిలో నుండి ఇవ్వరాదు అని ఈ తలంపును ముగించాడు (2కొరింథి 8:12) దశమ భాగము విషయములో తనకు కలిగిన దానిలో 10 శాతము ఇవ్వాలి. అయితే ఇది బైబిలు నియమము. మనమిచ్చే కానుకలకు వర్తించదు. మీ హృదయములో నిర్ణయించుకున్న ప్రకారము ఇవ్వాలి (2కొరింథి 9:7) ప్రతివారు కలిగినదానిలో నుండి ఇవ్వాలి. నిష్పత్తి ప్రకారము ఇవ్వాలి. ప్రణాళిక లేకుండా ఇచ్చుటనేది సాధ్యము కాని విషయము.

**దశమ భాగాలు, ఇతర కానుకలు ఇచ్చుటలో ఎంత విశ్వాసముగా ఇస్తున్నారు. మీరు పేదవారైన ధనికులైనా కలిగిన దానిలో నుండి ఇయ్యుడి అని బైబిలు చెబుతుంది. అందరు సమానముగా ఇమ్మని బైబిలు చెప్పులేదు. కానుకలివ్వవలసినపుడు ఏయే సాకులతో వాటిని వ్వకుండా మీ యొద్దనే ఉంచుకొనుచున్నారు?**

**బుధవారం** **సెప్టెంబరు 9**

## వైఖరి

**2కొరింథి 8:1-5ను చదువుడి. ఎంతో దాతృత్వములో మాసిదోనీయులు కానుకలను అర్పించుటలో వెనుక ఉన్న కారణమేమైయుంటుంది?**

మాసిదోనీయులు కనుపరచిన అనుకూల వైఖరి అనేక రీతులలో చూడవచ్చును.

**మొదటగా : వారు మిగుల సంతోషముతో ఇచ్చిరి (2కొరింథి 8:2).**

మాసిదోనియులు పేద వారైనను మిగుల సంతోషముతో ఇచ్చిరి (2కొరింథి 8:2) అని పౌలు చెప్పెను. సంతోషముతో ఇచ్చు వారిని దేవుడు ప్రేమించును (2కొరింథి 9:7) సంతోషముతో అనే పదమునకు గ్రీకు భాషలోని నూతన నిబంధనలో ఒకే ఒక్కసారి పేర్కొనడం జరిగింది. అదే కుటుంబము నుండి పుట్టుకొచ్చిన వేరొక పదము నూతన నిబంధనలో వేరేచోట ఉపయోగించబడెను "సంతోషముతో పని జరిగించవలెను" (రోమా 12:8) ఈ పదము బైబిలేతర సాహిత్యములో ఆనందకరమైన మరియు ఉత్సాహకరముగా అనే పదములు వాడబడెను. 2కొరింథి 9:7 ప్రకారము సంతోషముగా ఇచ్చుట అనగా అసమ్మతిలేకుండా ఇచ్చుట అని అర్ధము.

**రెండవది : వారు దాతృత్వముతో ఇచ్చిరి (2కొరింథి 8:2)**

మాసిదోనియులు చూపించిన దాతృత్వమును గూర్చి పౌలు చెప్పక పూర్వమే వారు చాలా పేదరికములో ఉన్నారు అని చెప్పెను. "జెనరా సిటి" అనే పదము గ్రీకు భాషలో "హెప్లొటిటోస్" అనే పదము 2కొరింథి 8 మరియు 9లో రెండుసార్లు కన్నా ఎక్కువగా కనిపిస్తుంది. పౌలు ఈవిధంగా చెప్పెను. ఇట్టి ఔదార్యము వలన మా ద్వారా దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లింపబడును. (2కొరింథి 9:11) అనగా మనము ఇచ్చితిమి గదా, అది మరింత ఇచ్చులాగున చేయును అని అర్ధము. ఇంకా ముందుకు వెళ్ళితే పౌలు ఈలాగు చెప్పెను. మీరు చూపిన ఔదార్యమును బట్టి అని వ్రాయబడెను (2కొరింథి 9:13) ఔదార్యమును బట్టి ఇచ్చుట అనగా క్రీస్తు యొక్క సువార్తను ఒప్పుకొనుట అని అర్ధము.

**మూడవది :** వారు వారి సొంత మన: పూర్వకముగా ఇచ్చిరి (2కొరింథి 8:3) అనగా వారు స్వచ్ఛంధముగానే ఇచ్చిరని అర్ధము. వారికున్న వనరులు చాలా పరిమితముగా ఉన్నవి. అయినప్పటికి వారు ఔదార్యముతో ఇచ్చిరి. ఇదే స్వభావమును తీతు చూపించుట ద్వారా అనగా కొరింథుకు వెళ్ళెను (2కొరింథి 8:17)

**నాల్గవది : ఇచ్చుటనునది ఒక ఆధిక్యతగా భావించి వారు ఇచ్చిరి (2కొరింథి 8:4).**

ఈ వైఖరి మాసిదోనీయులు విజ్ఞప్తితో వారు కానుకలను ప్రోగు చేస్తామనే విన్నపమున్నది. ఈ సేవలో వారు పాల్గొనాలనే విన్నపము స్వచ్ఛందముగా వారి యొద్ద నుండి వచ్చెను. (2కొరింథి 8:4)

**చివరిగా : పరిపూర్ణమైన సమర్పణా దృక్పథముతో వారు కానుకలను ప్రోగు చేసే కార్యక్రమములో పాల్గొనెను (2కొరింథి 8:5).**

వారు ముందుగా ప్రభువుకు సమర్పించుకొనిరి. అటు తరువాత దేవుని చిత్తప్రకారము మనకు సమర్పించిరి. (2కొరింథి 8:5) ప్రభువుకు సమర్పించుకోవాలనే వైఖరి వారిని ఇతరుల కొరకు సమర్పించుకొనే రీతిలో నడిపించెను. మాసిదోనీయులు అనుకున్న దానికన్నా ఎక్కువగా విస్తరించారు. ఆవిధంగా ఔదార్యము ఇచ్చుటలో ద్రవ్యము ఒక్కటే కాదు. మనస్సును కూడా ఇచ్చు పనిలో అధికముగా వృద్ధి చెందారు.

## గురువారం సెప్టెంబరు 10

### ఐకమత్యము

యూదయలో ఉన్న పేద క్రైస్తవ సంఘముల నిమిత్తమై కొంత కానుకలను ప్రోగుచేయవలసినదిగా కొరింథు సంఘములను పౌలు ప్రోత్సహించుచుండెను. ఆయనకున్న లక్ష్యాలలో ఒకటి ఏమిటంటే కొరింథు సంఘము ఐకమత్యమును తీసుకురావాలనే కోరిక చాలా బలముగా ఉన్నది. పౌలుకు వారందరు కలిసి సువార్తను ప్రకటించుటలో భాగస్తులై యుండాలని కోరుచున్నాడు. యెరూషలేములో ఉన్న యూదయ క్రైస్తవుల వలె కొరింథులో ఉన్న అన్యజనములలో నుండి క్రైస్తవ సంఘములకు మీరు కూడా దేవుని కుటుంబములో యూదులవలె భాగమైయున్నారని యూదేతరులు క్రైస్తవులైన సంఘములకు వీరు కూడా దేవుని కుటుంబములో యూదులవలె భాగమైయున్నారని యూదేతర క్రైస్తవులను ప్రోత్సహించుచున్నాడు. అనగా ఒకప్పుడు యూదులకు యూదయ క్రైస్తవులకు వ్యతిరేకముగా వున్న వారు ఇప్పుడు ఇరువురు దేవుని కుటుంబ సభ్యులే అని పౌలు ప్రోత్సహించాడు. రాబోవు తరాల వారికి మాదిరిగా ఉండునట్లు శక్తివంతమైన యూదయ క్రైస్తవులు, అన్యజనుల నుండి క్రీస్తును అంగీకరించిన క్రైస్తవులు, ఈ ఇరు వర్గములవారు బలమైన క్రైస్తవ కుటుంబముగా ఉండాలనియు, వీరు సంఘానికి మంచి సాక్షులుగా ఉండాలని కోరుకొనెను.

తీతు మరియు మరొక ఇద్దరు సహోదరులు కొంత నిధిని ప్రోగుచేయుటకు బాధ్యత ఇవ్వబడిరి. సంఘ క్షేమము నిమిత్తము దేవుడు తీతు యొక్క హృదయములో ఆ భావాన్ని పెట్టెను (2కొరింథి 8:16) సంఘముల ద్వారా దేవుడు ఆ ఇరువురిని ఎన్నిక చేసుకొనే బాధ్యతను అప్పగించెను. (2కొరింథి 8:18-23) "క్రీస్తు మహిమ సంఘముల యొక్క వార్తాహరులు" అని వారికి పేరు పెట్టబడెను. (2కొరింథి 8:23) వారిరువురు నిర్ణయించిన సంఘాలుగాని ఏమని పిలిచిన ఇబ్బంది ఏమీలేదు. కానుకలిచ్చుట ద్వారా వారు క్రీస్తుకు విధేయులుగా ఉన్నారనే విషయము ముఖ్యము (ఎఫెసి 4:15).

2కొరింథి 8-9లో పేర్కొనబడిన విషయమేమంటే ప్రోగు చేయబడిన కానుకలు దేవుని ద్వారా సంఘాలలో ఏర్పాటు చేయబడిన వారికి మాత్రమే నిధిని ఇవ్వాలని

హెచ్చరిస్తుంది. అన్ని సంఘములు (2కొరింథి 8:18) ఎన్నిక చేయబడిన (2కొరింథి 8:19) వాని సంఘముల దూతలను మరియు క్రీస్తు మహిమయునై ఉన్నారని చెప్పవలెను. (2కొరింథి 8:23) ఆ విధముగా వారికి ఇవ్వబడిన హెచ్చరిక వర్తమానము ఆశ్చర్యాన్ని కలిగించేది కాదు. మీరు ప్రేమించిన వీరు సంఘాల యెదుట వారిని గూర్చి సాక్ష్యమియ్యవలెను (2కొరింథి 8:24).

క్రైస్తవ దేవాలయాలకు కానుకలను తీసుకొని వచ్చుట అనే విధానము దేవుని చేత ఈ భూమి మీద ఏర్పాటు చేయబడినది. ఆవిధానము ఐకమత్యమును ప్రోత్సహించును. అదే సమయములో ఐకమత్యము వలన కలుగు ఫలితమును కూడా గుర్తించాలి (2కొరింథి 8:13,14) డబ్బు అనేది చాలా గొప్ప ఐక్యము చేసే సాధనమైయున్నది. అదే సమయములో సభ్యులందరు ఏక దృష్టి కలిగినవారు కాని యెడల డబ్బు అనేది వేర్పాటు వాదమును కూడా సృష్టించగలదు.

**రోమా 15:26,27 ఏవిధంగా ఐక్యత నిమిత్తం పౌలు ఆశపడుచున్నాడనే విషయాన్ని ఎట్లు బయలుపర్చబడినది?**

చివరిగా పౌలు కానుకలను ప్రోగుచేయుట గూర్చి మాట్లాడుచు అదొక సువార్త సేవ. దేవుని కృపా చర్య, దీవెనగా ఉండే ఆరాధన విధానము, అది సహనమునకు చిహ్నము. ఇవన్ని కానుకలను ప్రోగు చేయుట ద్వారా లభించును. దానిని గూర్చి ఆలోచించుడి.

**విదేశాలలో ఉన్న సంఘాలకు, సువార్తను ప్రకటించే పనులకు కానుకలను ప్రోగు చేయుట వలన సంఘములో ఐకమత్యం ఏవిధంగా నెలకొల్పబడును?**

## శుక్రవారం సెప్టెంబరు 11

## అదనపు అధ్యయనం

ఎలెన్ జి వైట్ అపొ.కార్యలోని 'ఎ లిబరల్ చర్చి' ఉదార స్వభావముగల క్రైస్తవ సంఘము, పుటలు 335-845.

ఎవరి హృదయములైతే క్రీస్తు యొక్క ప్రేమతో నిండియుండునో వారు ఆయన మాదిరిని అనుసరించెదరు. క్రీస్తు మన కోసం ఆయన పేదవాడాయెను. ఆయన పేదరికము ద్వారా మనము ధనవంతులుగా చేయబడుదుము. మన ధనము, సమయము, పలుకుబడి సమస్త వరములు అవన్ని దేవుడు మనకు అనుగ్రహించినవే. ఇవన్నియు కూడా సువార్త పనిని ముందుకు తీసుకొని వెళ్ళినపుడు మాత్రమే వాటికి విలువ కూడా వస్తుంది. తొలి సంఘాలలో ఆ విధానముగానే జరిగినది. "నేటి క్రైస్తవ సంఘమును చూచినపుడు ఆత్మ శక్తి ద్వారా వారిలో లోకాశలను విడిచి, తోటి మానవులు ఈ రక్షణ సువార్తను వినునట్లుగా త్యాగములు చేయుటకు సిద్ధపడెను. సువార్త సత్యములను ప్రకటించినపుడు ఆ సత్యములు అనేకమంది మీద శక్తివంతమైన ప్రభావమును కలుగజేయును" -ఎలెన్ జి వైట్, అపొ.కార్యాలు పుట 71.

ప్రభువైన యేసుకు మన కానుకలు అవసరములేదు. మనము ఇచ్చే కానుకలు, సమర్పించే వరములను బట్టి ఆయనను మనము ధనవంతునిగా చేయలేము. కీర్తనకారుడు ఈ విధముగా చెప్పాడు. “సమస్తమును నీ యొద్దనుండే మాకు వచ్చుచున్నవి. ప్రభువా నీ సొంతముగానే వీటిని నీవు మాకు అనుగ్రహించితివి. అయినప్పటికి ఆయన కృపను బట్టి మన యొక్క ప్రశంసలను ఆయనకు తెలియపర్చుటకు ఆయన మనకు అనుమతి ఇచ్చెను. ఇతరుల కొరకు మన స్వార్ధమును త్యాగము చేయాలి. ఈ ఒక్క విధానము ద్వారానే దేవుడు మన యెడల చూపించిన ప్రేమ అనుగ్రహించిన దీవెనలకు మన కృతజ్ఞతలను తెలుపుకొనగలము” ఎలెన్ జి వైట్, గృహనిర్వాహకత్వమును గురించి హెచ్చరికలు, పుటలు 18,19.

మానవునికి దేవుడిచ్చిన వరము ఎంతగొప్పది? ఆయనకు మించి ఇంకెవ్వరు ఇవ్వలేని రీతిలో ధారాళముగా దేవుడుమనకు అనుగ్రహించెను. తిరుగుబాటు చేసిన మనుష్యుల కుమారులు ఆయన ప్రేమను గ్రహించిన వారై ఆయన లక్ష్యము నెరవేరునట్లు వారిని ఆయన చెంతకు నడిపించుకొనును. దేవుడు మనలను ప్రేమించి తన ఏకైక కుమారుని మన కొరకు తన ప్రాణమును అర్పించేవిధంగా చేసెను. అయితే దేవుని ప్రేమను గ్రహించిన వారమై నీకు దేవుడు అనుగ్రహించిన వరములను తిరిగి ఆయన నామ ఘనతార్ధమై నీ వరములను, నీ కానుకలను ఆయనకు సమర్పించెదవా? - ఎలెన్ జి వైట్, ఎడ్వంటిస్టు రివ్యూ మరియు సబ్బాతు హెరాల్డు, మే 15, 1900.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. 2కొరింథి 8:9పై మీ ధ్యానముంచుడి. గృహనిర్వాహకత్వమునకు యేసు యొక్క మాదిరి ఎందువలన అంత ప్రాముఖ్యమైనది?

2. యోహాను 3:16లో పరలోకపు ప్రేమ చూపించబడెను. (యోహాను 15:13; ఎఫెసి 5:2, 25; గలతీ 2:19,20; 1యోహాను 3:16 చదువుడి. ఈ వాక్యములతోపాటు యోహాను 3:16లో సమానమైన అంశములు ఏమిటి? వాటి నుండి వచ్చే వర్తమానమేమి?

3. 2కొరింథి 8-9 చదివిన తరువాత కలిగే వ్యక్తిగత మేలు లేమిటి?

4. ఒక క్రమమైన పద్ధతినిగూర్చి తెలుసుకున్న తరువాత యేసుకు మాదిరిగా తీసుకున్న విషయాలు త్యాగము చేయుట ద్వారా ఆయన మాదిరి నీవు తీసుకొని ఏ కార్యాలు చేయగలవు?

❋✶❋